# మేల్కోండి..




**కరీంనగర్ -నవభూమి:** - కరీంనగర్ గ్రామీణ మండల రెవెన్యూ కార్యాలయంలో ఓటరు నమోదు బ్యానర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ మండలి ఎన్నికల ప్రచార సందడి రోజురోజుకు పెరుగుతోంది. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు క్షేత్రస్థాయిలో ప్రచారం ముమ్మరం చేశారు. పట్టభద్రులను, ఉపాధ్యాయులను కలుస్తూ.. ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచిస్తున్నారు. కానీ ఓటరు నమోదు ప్రక్రియ మాత్రం నత్తనడకన సాగుతోంది. దరఖాస్తుల స్వీకరణకు నవంబరు 6వ తేదీ వరకు గడువు ఉండటంతో 13 రోజులే మిగిలి ఉంది. ఇకనైనా అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు నమోదుకు కదలాల్సిన అవసరముంది.నమోదు కేంద్రాలు వెలవెల..జిల్లాల్లోని అన్ని తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేక అధికారిని నియమించి దరఖాస్తులను అందుబాటులో ఉంచారు. అయినా ఆదరణ అంతంతా మాత్రంగానే ఉంటోంది. దీపావళి పండగ అనంతరం నమోదు ప్రక్రియ వేగం పుజుకోనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఉపాధ్యాయుల్లోనూ స్పందన అంతంతే..సాధారణంగా ఉపాధ్యాయ, అధ్యాపక వృత్తిలో కొనసాగే వారు నమోదులో ముందుంటారని ఎవరైనా భావిస్తుంటారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు విషయంలో మాత్రం ఆ వర్గాలు ఆసక్తి చూపడంలేదని తాజా గణాంకాలను చూస్తే తెలుస్తోంది. ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాఠశాలలకు వెళ్లి స్వచ్ఛందంగా నమోదు పత్రాలు అందజేసినా పరిస్థితిలో మార్పు కనిపించడంలేదు. మండలి ఎన్నికల్లో ఓటు వేయాలంటే కొత్తగా అర్హులందరూ దరఖాస్తు సమర్పించాలి. ఇప్పటివరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉపాధ్యాయులు 1761, పట్టభద్రులు 66,743 ఓటర్లుగా నమోదు చేసుకున్నారు.ఓటరుగా ఎవరు నమోదు చేసుకోవచ్చు..పట్టభద్రులు ఓటు నమోదు (ఫారం-18 చేసుకోవాలంటే) 2021 అక్టోబరు 31 వరకు డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. ఉపాధ్యాయులు, అధ్యాపకులైతే 2018 నవంబరు వరకు మూడేళ్లకు తగ్గకుండా ఉన్నత పాఠశాల, కళాశాల స్థాయి విద్యాసంస్థల్లో పని చేసి ఉండాలి. వారు ఫారం-19తో ఓటరు నమోదు చేసుకునే వీలుంటుంది. చరవాణిలోనూ.. ఉన్న చోట నుంచే ఓటరు నమోదు చేసుకునే అవకాశం సైతం ఎన్నికల కమిషన్ కల్పించింది. అందుకు %ఞఞ.ఎవశీవశ్రీఖఅ-స్త్రుఖఆ.అఱఎ.ఱఅ% వెబ్‌సైట్‌ను ప్రవేశపెట్టింది. పట్టభద్రులు ఫారం-18, ఉపాధ్యాయులైతే ఫారం-19 దరఖాస్తును పూరించి గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన డిగ్రీ ప్రొవిజనల్, ఆధార్, ఓటరు ఐడీ పత్రాలతోపాటు ఫొటోను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తే మీరు ఓటరుగా నమోదైనట్లే.

## నాలుగు నెలలు..
# 7,583 దరఖాస్తులు







నవభూమి
కరీంనగర్
అనుబంధం
26 అక్టోబర్,2024 శనివారం పేజీలు:3
www.epaper.navabhoomi.in

## ఎవరికి వారే.. రసవత్తరంగా
# జగిత్యాల రాజకీయం



**కరీంనగర్: -నవభూమి:** 'నేను నమ్ముకున్న నా కాంగ్రెస్ పార్టీ నుంచి నాకు అగౌరవం ఎదురవుతోంది. ఒకరకంగా ఇది నేను అవమానకరంగా భావిస్తున్నా.ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న పార్టీ వైఖరి వల్ల కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. నాలాంటి వాళ్లు తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నా భవిష్యత్తు కార్యాచరణకు మీరే మార్గదర్శకం చేయగలరు.'ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవేదన 'జగిత్యాల అభివృద్ధే నా అజెండా. ప్రస్తుతం ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నా. అవసరమైతే నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుంటా. రోళ్లవాగు ప్రాజెక్ట్ నిర్మాణం సహా కీలకమైన ప్రగతి ఇంకా జగిత్యాలకు అందాలి. నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తా. ఫిరాయింపులతో హత్యలు జరుగుతున్నాయని విమర్శించిన వారి తీరును ఖండిస్తున్నాను. నేనేంటో ఇక్కడి ప్రజలకు తెలుసు.'జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ జగిత్యాల కాంగ్రెస్‌లో రసవత్తర రాజకీయ పోరు సాగుతోంది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా జగిత్యాలలో కాంగ్రెస్ అంటే జీవన్‌రెడ్డియే. ఎన్నికల్లో గెలిచినా, ఓడినా పార్టీలో ఆయన నాయకత్వానికి మాత్రం ఎదురు లేదు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భారాస నుంచి కాంగ్రెస్‌లో చేరడం.. ఇద్దరు నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం ఆ పార్టీ శ్రేణులను కలవరపెడుతోంది. ఇదే సమయంలో కాంగ్రెస్ నేత గంగారెడ్డి హత్యతో జీవన్‌రెడ్డి పార్టీపై చేసిన విమర్శలు.. ఫిరాయింపులతో వచ్చిన నాయకుల వల్లే ఈ పరిస్థితి అని ఆరోపణలు చేయడం కలకలం రేపింది. పరోక్షంగా ఎమ్మెల్యేను లక్ష్యంగా చేసుకున్నారన్న అభిప్రాయం కలిగింది. ఈ ఘటన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సందిగ్ధావస్థలో పడేసింది. పార్టీ పదేళ్ల తరవాత అధికారంలోకి వచ్చిందన్న ఆనందంలో ఉన్న సమయంలో ఈ పరిణామాలపై వారు కలవరపడుతున్నారు.ఆవేదనలో జీవన్‌రెడ్డి..సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రాగా.. తాను ఓడిపోవడంతో నిరాశకు గురయ్యారు. తరువాత లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ స్థానం నుంచి బరిలోకి దిగి పరాజయం పాలవడంతో రాజకీయంగా మరింత ఇబ్బంది పడ్డారు. ఎమ్మెల్సీ పదవిలో కొనసాగుతుండటంతో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ముందుకెళ్తున్న ఆయన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భారాస నుంచి కాంగ్రెస్‌లో చేరడంతో షాక్ తిన్నారు. తనపై గెలిచిన వ్యక్తిని పార్టీలో చేర్చుకుంటున్నప్పుడు కనీస సమాచారం ఇవ్వకపోవడంపై కినుక వహించారు. పార్టీ పెద్దల వైఖరిని తప్పుబట్టిన ఆయన్ని మంత్రి శ్రీధర్‌బాబుతోపాటు పార్టీ పెద్దలు బుజ్జగించారు. తరవాత పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గానే పాల్గొంటున్నారు. కానీ గతంలోలా తన అనుచరులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోతున్నానన్న ఆవేదన ఆయనలో ఉందని స్థానిక నాయకులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఆయన ముఖ్య అనుచరుడైన గంగారెడ్డి దారుణ హత్యకు గురవ్వడం ఆయనను తీవ్రంగా బాధపెట్టింది. ఈ క్రమంలోనే బాహాటంగానే పార్టీ వైఖరిని విమర్శించడం.. తాజాగా పార్టీ జాతీయాధ్యక్షుడికి లేఖరాయడంతో ఆయన రాజకీయ అడుగులెటు అన్న చర్చ సాగుతోంది.కలవని చేతులు...ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఈ ఏడాది జూన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటినుంచి ఇప్పటి వరకు ఆయన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో నేరుగా కలిసిన సందర్భాలు ఒకట్రెండు మాత్రమే ఉన్నాయి.

# సమస్యల్లో.. సంక్షేమ వసతి గృహాలు



**కరీంనగర్ –నవభూమి:** జిల్లాలో పేద, మధ్య తరగతి వర్గాల విద్యార్థుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ వసతిగృహాలు సమస్యల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి.కరీంనగర్‌తోపాటు పలు ప్రాంతాల్లోని వసతిగృహాల్లో ప్రవేశాలు దొరక్క బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. చాలా చోట్ల పక్కా భవనాలు లేవు. అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. కిటికీలు, తలుపులు విరిగిపోయాయి. విద్యార్థులకు అవసరమైన బెడ్‌షీట్లు, కార్పెట్లను ప్రారంభంలోనే అందించినా.. కొన్ని చోట్ల దుప్పట్లను నేటికీ పంపిణీ చేయలేదు. చాలా చోట్ల విద్యార్థులు చన్నీటితో స్నానం చేస్తున్నారు.ఇంటి నుంచే దుప్పట్లు వసతిగృహం : ప్రభుత్వ ఎస్సీ కళాశాల బాలుర వసతిగృహం ప్రాంతం : హుజూరాబాద్ విద్యార్థుల సంఖ్య : 40 బ్లాంకెట్లు ఇచ్చారా? : ఏడాది కిందట ఇచ్చారు. విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకొని కప్పుకొంటున్నారు. కిటికీలు, తలుపులు ఎలా ఉన్నాయి : కిటికీలకు జాలీలు కొన్ని చినిగిపోయాయి.స్నానానికి వేడి నీటి సదుపాయముందా? : ఉంది.హుజూరాబాద్ గ్రామీణం చిరిగిన దోమతెరలు వసతిగృహం : ఎస్సీ బాలుర వసతిగృహం ప్రాంతం : గంగాధర విద్యార్థుల సంఖ్య : 34 మంది బ్లాంకెట్లు ఇచ్చారా? : ముగ్గురు విద్యార్థులకు తప్ప అందరికీ ఇటీవల అందజేశారు.కిటికీలు, తలుపులు ఎలా ఉన్నాయి : కిటికీలకు ఏర్పాటు చేసిన దోమతెరలు (జాలీలు) చిరిగిపోయాయి.స్నానానికి వేడి నీటి సదుపాయముందా? : గీజర్ ఉన్నా కనెక్షన్ ఇవ్వకపోవడంతో.. విద్యార్థులు నల్లాల కింద చన్నీటి స్నానం చేస్తున్నారు.గంగాధర విరిగిన కిటికీలు వసతిగృహం : సమీకృత వసతిగృహం ప్రాంతం : చొప్పదండి విద్యార్థుల సంఖ్య : 128 మంది బ్లాంకెట్లు ఇచ్చారా? : నెల కిందట దుప్పట్లు అందజేశారు.కిటికీలు, తలుపులు ఎలా ఉన్నాయి : కిటికీల తలుపులు విరిగిపోయి, దోమలు రాకుండా ఉండే తెరలు పాడయ్యాయి. స్నానాల గదుల తలుపులు తుప్పు పట్టిపోయాయి.స్నానానికి వేడి నీటి సదుపాయముందా? : వేడి నీటి సదుపాయం కల్పించలేదు.చొప్పదండి స్నానానికి చల్లటి నీరే దిక్కు వసతిగృహం : ఎస్సీ బాలుర వసతిగృహం ప్రాంతం : జమ్మికుంట విద్యార్థుల సంఖ్య : 50 బ్లాంకెట్లు ఇచ్చారా? : ఆగస్టు 30న పంపిణీ చేశారు.కిటికీలు, తలుపులు ఎలా ఉన్నాయి : కిటికీలు, తలుపులు బాగానే ఉన్నాయి.స్నానానికి వేడి నీటి సదుపాయముందా? : ఏడాది కిందట గీజర్ కాలిపోవడంతో చన్నీటి స్నానం చేస్తున్నారు.జమ్మికుంట పని చేయని గీజర్ వసతిగృహం : ఎస్సీ బాలుర కళాశాల వసతిగృహం ప్రాంతం : కరీంనగర్‌లోని రాంనగర్ విద్యార్థుల సంఖ్య : 70 బ్లాంకెట్లు ఇచ్చారా? : ఇంకా సరఫరా కాలేదు కిటికీలు, తలుపులు ఎలా ఉన్నాయి : కిటికీలు తలుపులు బాగానే ఉన్నా.. వాటికి అమర్చిన దోమతెరలు పలు చోట్ల చిరిగిపోయాయి.స్నానానికి వేడి నీటి సదుపాయముందా? : వేడి నీటి సరఫరా యంత్రం(గీజర్) పని చేయడంలేదు.కిటికీలకు జాలీలు లేవు వసతిగృహం : ఎస్సీ బాలుర వసతిగృహం ప్రాంతం : శంకరపట్నం విద్యార్థుల సంఖ్య : 42 బ్లాంకెట్లు ఇచ్చారా? : ఇటీవల విద్యార్థులకు అందజేశారు.కిటికీలు, తలుపులు ఎలా ఉన్నాయి : కిటికీలకు జాలీలు ఏర్పాటు చేయలేదు.స్నానానికి వేడి నీటి సదుపాయముందా? : గీజర్ పని చేయకపోవడంతో చన్నీటి స్నానం చేస్తున్నారు.శంకరపట్నం వెంటిలేటర్లకు గోనె సంచులు వసతిగృహం : సమీకృత బీసీ వసతిగృహంప్రాంతం : మానకొండూర్ విద్యార్థుల సంఖ్య : 143బ్లాంకెట్లు ఇచ్చారా? : పంపిణీ చేశారు కిటికీలు, తలుపులు ఎలా ఉన్నాయి : వెంటిలేటర్లకు గ్లాసులు బిగించకపోవడంతో అడ్డుగా గోనె సంచులు పెట్టారు.స్నానానికి వేడి నీటి సదుపాయముందా? : సదుపాయం ఉంది మానకొండూర్ దాతలూ.. స్పందించండి సంక్షేమ వసతిగృహ విద్యార్థుల ఇబ్బందులను తీర్చేందుకు జిల్లాలోని దాతలు స్పందించి ముందుకొస్తే వారికి ప్రయోజనం కలగుతుంది. జన్మదిన వేడుకలు, ఇతరత్రా సమయాల్లో విద్యార్థులకు అవసరమైన వసతులు వాటిని కల్పిస్తే కొంతమేరకు సమస్యలు తీరుతాయి. తక్కువ ఖర్చుతోనైనా తోచిన రీతిలో చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తే వారికి తోడ్పాటునందించిన వారవుతారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు స్పందిస్తే.. పేద పిల్లలకు సహాయం చేసినవారవుతారు.













## ఆర్నకొండ అంగన్వాడి కేంద్రంలో 'శుక్రవారం సభ'



**చొప్పదండి, అక్టోబర్ 25( నవభూమి ):** చొప్పదండి మండలం ఆర్నకొండ అంగన్వాడీ కేంద్రంలో "శుక్రవారం సభ" నిర్వహించారు. ప్రతి శుక్రవారం గురువారము చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ప్రోగ్రాం ఉంటుందన్నారు. ఎత్తు బరువు సక్రమంగా లేని పిల్లలకు బాలామృతం ఇస్తామన్నారు. గర్భిణీ స్త్రీలకు ఐరన్ మాత్రలు ఇస్తామని, టీటీలు వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ణకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి జయరాజు, హెల్త్ అసిస్టెంట్ నారాయణరెడ్డి, అంగన్వాడి టీచర్లు కడారి సరోజ, శైలజ, అమృత ,సరోజిని ,లక్ష్మి, వి వో ఏలు తార, కవిత, ఆశలు వనిత, త్రివేణి ,పద్మ, ఏ ఎన్ ఎం లు, తల్లులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా ప్రోగ్రాంను వినియోగించుకోవాలి



**చొప్పదండి, అక్టోబర్ 25(నవభూమి):** ఆరోగ్య మహిళా ప్రోగ్రాంను మహిళలు వినియోగించుకోవాలని, గర్భిణీ స్త్రీలు తగిన పోషకాహారం తీసుకోవాలని చొప్పదండి మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు అన్నారు. కిచెన్ గార్డెన్, పిల్లల పోషకాహారం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు, సిడిపిఓ కస్తూరి, ఏ సి డి పి ఓ నరసింగ రాణి, కార్యదర్శి గంగాజమున ,అంగన్వాడి టీచర్ పద్మ, ఏఎన్ఎం లక్ష్మి ,ఆశ ,తల్లులు హాజరయ్యారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

**చొప్పదండి, అక్టోబర్ 25(నవభూమి):** చొప్పదండి లోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ ఏడిఏ ప్రియదర్శిని శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు నకిలీ ఎరువులు నకిలీ విత్తనాలు విక్రయించవద్దని హెచ్చరించారు. లేకుంటే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎరువులు ఈపోస్ మెషిన్ ద్వారానే విక్రయాలు జరపాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



## నిధులు మంజూరైనా..



**మల్లాపూర్ –నవభూమి:** కంకర తేలి అధ్వానంగా రేగుంట–వెంపల్లి పంచాయతీ రహదారి మల్లాపూర్ మండలంలోని పంచాయతీ రహదారులు అధ్వానంగా మారడంతో ప్రయాణానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని రేగుంట–వెంపల్లి రహదారికి ఏడాది కిందట రూ.55 లక్షలు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో రాయికల్‌కు చేరుకోవడానికి వెంపల్లి, వెంకట్రావుపేట, జగన్నాథపూర్‌లకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మల్లాపూర్ మండల కేంద్రం నుంచి మొగిలిపేట, రత్నాపూర్, గుండంపల్లి వెళ్లేందుకు గతంలో నిర్మించిన రహదారులకు కనీస మరమ్మతు చేపట్టాలని పలుమార్లు ప్రజాప్రతినిధులను కోరుతున్నా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మల్లాపూర్ మండల కేంద్రం నుంచి గుండంపల్లి వెళ్లే రహదారికి నిధులు మంజూరు కాగా పనులు చేపట్టిన గుత్తేదారు కంకర వేసి వదిలేయడంతో రహదారిపై ప్రయాణమంటేనే ప్రజలు జంకుతున్నారు. పూర్తిస్థాయిలో రహదారి నిర్మాణం కాకపోవడం, గతేడాది కురిసిన భారీ వర్షాలకు చెడిపోయిన కల్వర్టుల స్థానంలో ఇటీవల నిధులు మంజూరైనప్పటికీ పనులు ముందుకు సాగడంలేదు. గొర్రెపల్లి–వాల్గొండ రహదారికి మూడేళ్ల కిందట రూ.2.40 కోట్లు మంజూరైనప్పటికీ అటవీశాఖ అడ్డంకితో కల్వర్టులు నిర్మించినప్పటికీ రహదారుల నిర్మాణం నిలిచిపోయింది. మల్లాపూర్–మొగిలిపేట గ్రామాల మధ్య బీటీ రహదారికి సైతం నిధులు మంజరైనా పనులు చేపట్టకపోవడం ప్రజల పాలిట శాపంగా మారింది.

### అత్యుత్తమ సదుపాయాలు..

# మెరుగైన నిర్వహణ

**గోదావరిఖని –నవభూమి:** గోదావరిఖని ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులు విశాలమైన భవనాలు...ఎయిర్ కండీషనింగ్ తరగతి గదులు... మెరుగైన నిర్వహణ... తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్న వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు గోదావరిఖనిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. తెలంగాణలోని వివిధ వైద్య కళాశాలల్లో చదువుతున్న కేరళకు చెందిన సుమారు 1500 మంది విద్యార్థులు 'తెలంగాణ–మల్లు' పేరిట ఏర్పాటు చేసుకున్న వాట్సప్ గ్రూపుల్లో ఆయా కళాశాలల్లోని వసతులు, విద్యాబోధన తీరును వివరిస్తున్నారు. తాజాగా 2024–25 బ్యాచ్‌లోను కేరళకు చెందిన ఏడుగురు విద్యార్థులు చేరారు. ఉత్తరప్రదేశ్, జమ్మూకశ్మీర్ తదితర రాష్ట్రాల నుంచి సైతం విద్యార్థులు అధిక సంఖ్యలో చేరారు. గోదావరిఖనిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్‌లో 150 సీట్లు ఉండగా అందులో జాతీయ కోటాకు 22 సీట్లు కేటాయించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ఆయా రాష్ట్రాల్లోని ప్రముఖ కళాశాలల్లో సీట్లు వచ్చే అవకాశమున్నప్పటికీ గోదావరిఖనిలోని వైద్య కళాశాలలో చేరేందుకు ఆసక్తి చూపారు. రాష్ట్రంలోని 28 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రథమ ప్రాధాన్యతగా గోదావరిఖని వైద్య కళాశాలను ఎంచుకోవడం గమనార్హం. 2024–25 విద్యా సంవత్సరంలో గోదావరిఖనిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో చేరిన వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు 'న్యూస్‌టుడే'తో పంచుకున్న అంశాలివీ...సీనియర్ల సూచనలు...ఇప్పటికే గోదావరిఖనిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో చదువుకుంటున్న కేరళకు చెందిన సీనియర్ల ద్వారా అనేక విషయాలు తెలుసుకున్నాం. తెలంగాణలోని



వైద్య కళాశాలలో చదువుతున్న విద్యార్థులంతా ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకొని కళాశాలల నిర్వహణ, వసతులు, బోధనపై చర్చించుకుంటాం. దాని ప్రకారం గోదావరిఖనిలోని వైద్య కళాశాలలో మంచి వసతులు, ఉత్తమ బోధన ఉందని ఎక్కువగా సూచనలు వచ్చాయి. దూరమైనా సరే ఇక్కడే చేరాలనుకున్నాం. ఇక్కడికి వచ్చాక వసతులు చూశాక మరింత సంతృప్తి చెందాం. ప్రిన్సిపల్‌తో పాటు ప్రొఫెసర్లు, వార్డెన్లు, ట్యూటర్లు ఎంతో అప్యాయతగా వ్యవహరిస్తున్నారు. అతుల్‌కృష్ణ, అనఘ, త్రిషూర్(కేరళ) ఉత్తమ కళాశాల ఇదే...జాతీయ కోటాలో ఎంబీబీఎస్ సీటు పొందాలనుకునే వారు తెలంగాణలో మొట్టమొదటగా గోదావరిఖని వైద్య కళాశాలనే ఎంచుకుంటారు. మా రాష్ట్రానికి చెందిన సీనియర్లు ఇక్కడ ఉన్నారు. ఉత్తరప్రదేశ్‌లో సీటు వచ్చే అవకాశమున్నప్పటికీ గోదావరిఖని వైద్య కళాశాలలో వసతులు, నిర్వహణ తీరు నచ్చడంతో ఇక్కడే చేరాను. రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్‌లోనూ గోదావరిఖని వైద్య కళాశాలకు మంచి గుర్తింపు ఉంది. అభిషేక్ కార్తికేయన్, ప్రయాగరాజ్(ఉత్తర ప్రదేశ్) సర్వీసు నిబంధన లేకపోవడంతో... ఎంబీబీఎస్ పూర్తయిన తర్వాత తప్పనిసరిగా ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేయాలనే నిబంధన లేకపోవడంతో తెలంగాణలోని వైద్య కళాశాలలో చేరాలనుకున్నా. కళాశాల నిర్వహణ, ఫలితాలు, భవనాలు, వసతులు తదితర అంశాలను పరిశీలించాక గోదావరిఖని వైద్య కళాశాలలో చేరడమే ఉత్తమమని నిర్ణయించుకున్నా. ర్యాగింగ్ లాంటి సమస్యలు లేవు. బోధనపై ప్రత్యేక శ్రద్ధ వహించే ప్రొఫెసర్లు ఉండటంతో మొదటి రెండు బ్యాచ్‌లు ఉత్తమ ఫలితాలు సాధించాయి. వీటిని పరిశీలించిన అనంతరం నేను ఇక్కడ చేరా. ఇక్కడ సౌకర్యవంతమైన భవనాలు, వసతులు అందుబాటులో ఉన్నాయి.

# నాలుగు నెలలు..7,583 దరఖాస్తులు

**పెద్దపల్లి –నవభూమి:** పెద్దపల్లి రెవెన్యూ కార్యాలయంలో వివరాలు సరి చేస్తున్న తహసీల్దారు, సిబ్బంది 'కళ్ల ముందే భూమి కనిపిస్తున్నా మరొకరి పేరుపై పట్టా హక్కులుంటాయి.. సాగులో ఉన్నా ఆన్‌లైన్‌లో ఇతరుల పేరిట భూమి ఉండటంతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి.. ప్రభుత్వం సేకరించని భూమి కూడా నిషేధిత జాబితాలో చేరడంతో క్రయ విక్రయాలకు అనుమతించకపోవడం..' ఇలా వివిధ రకాల భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతుల కష్టాలు తొలగిపోతున్నాయి. దరఖాస్తుల పరిష్కారమే లక్ష్యంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేపట్టిన కార్యాచరణ సత్ఫలితాలిస్తోంది. ఏళ్ల తరబడి నిరీక్షించిన అన్నదాతల చేతికి పట్టా హక్కులు అందుతున్నాయి. 16,900 తిరస్కరణ ధరణి పోర్టల్ అందుబాటులోకి వచ్చాక వివిధ భూ సమస్యలపై జిల్లావ్యాప్తంగా 46,196 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 28,782 పరిష్కరించారు. మీసేవలో చేసిన ఫిర్యాదుల్లో వివరాలు తప్పుగా ఉండటం, ఆధారాలు లేకపోవడం తదితర కారణాలతో 16,900 దరఖాస్తులను తిరస్కరించారు. మరో 514 పరిష్కరించాల్సి ఉంది. నాలుగు నెలల కిందట కలెక్టర్‌గా శ్రీహర్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత 7,583 దరఖాస్తులకు మోక్షం లభించింది. సాదాబైనామా, కోర్టు కేసులు పెండింగ్, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాల్సి ఉండటంతో కొన్ని పరిష్కారానికి నోచుకోలేదు. మరికొన్నింటికి ఐచ్ఛికాలు(ఆప్షన్లు) రావాల్సి ఉంది. ఎందుకీ సమస్యలు! దస్త్రాల నమోదు సమయంలో సిబ్బంది చేసిన పొరపాట్లు రైతులకు శాపంగా మారాయి. ప్రభుత్వం సేకరించని భూములు కూడా సంబంధిత సర్వే నంబర్ల ఆధారంగా నిషేధిత జాబితాలోకి చేరడం. ఒకరి పేరిట ఉన్న యాజమాన్య వివరాలు ఆన్‌లైన్‌లో మరొకరి పేరిట నమోదు కావడం. భూమిపై పూర్తి హక్కులున్నా నోషనల్ ఖాతా(ఎలాంటి ఆధారాలు లేని సర్వే నెంబర్లు)లో చేరడం. పట్టా భూములను ప్రభుత్వ భూములుగా చూపడం. వివరాలన్నీ సక్రమంగా ఉన్నా డిజిటల్ సంతకం చేయకపోవడంతో ఆలస్యం కావడం. ఇదీ కార్యాచరణ భూ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. దరఖాస్తులను మండలాల వారీగా విభజించి పరిష్కారంపై తరచూ సమీక్షిస్తున్నారు. ప్రగతి లేని మండలాల్లో కారణాలు తెలుసుకొని అడ్డంకులను ఎలా అధిగమించాలో దిశా నిర్దేశం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు కింది స్థాయి నుంచి నివేదికలు తెప్పించుకుంటున్నారు. పాసు పుస్తకంలో తండ్రి పేరు, కులం, ఆధార్ వివరాలు, ఫొటోల్లో తప్పులుంటే సవరిస్తున్నారు. ఒక సర్వే నెంబరులోని పది ఎకరాల విస్తీర్ణంలో నలుగురికి పట్టాదారు పాసుపుస్తకాలుంటే అందులో ఒకరి విస్తీర్ణంలో కొంత వ్యత్యాసం ఉన్నా మిగిలిన ముగ్గురి భూముల లావాదేవీలు నిలిచిపోయాయి. ఇలాంటి వాటిని త్వరితగతిన సవరిస్తున్నారు. విస్తీర్ణంలో తప్పులు, పట్టా భూమికి బదులు ప్రభుత్వ భూమిగా నమోదవడం, భూ సేకరణ చేయని సర్వే నెంబర్లు నిషేధిత జాబితాలోకి చేరడం వంటి సమస్యలను పాత రికార్డుల ఆధారంగా పరిష్కరిస్తున్నారు. నోషనల్ ఖాతాల నుంచి తొలగించి యాజమాన్య హక్కులు కల్పిస్తున్నారు.

